## నేడు జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ నిరసనలు

**- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి**

**ఇబ్రహీంపట్నం, జులై 11, ప్రభాతవార్త:** ఉచిత విద్యుత్‌పై తానా సభలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన వాఖ్యలపై బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నేడు జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో, మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పిలుపునాచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అమెరికాలోని తానా మహాసభల్లో తెలంగాణ రైతాంగం ఉచిత విద్యుత్తే కోరుకోవడం లేదని చేసిన వాఖ్యలు సిగ్గుచేటని ఆయన విమర్శించారు.గతంలో కాంగ్రెస్ పాలనలో కరెంటు ఎంట్లుండేదో తిరిగి అదేపద్ధతలో తీసుకరావడానికి ప్రయత్నిస్తుందనడానికి రేవంత్ చేసిన వాఖ్యలే నిదర్శనమన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతు బంధు,రైతు భీమ పథకాల ఉసే లేకుండ పోతుందని అన్నారు.జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టి కాంగ్రెస్ పార్టీ దిష్టి బోమ్మను దగ్ధం చేయాలని ఆయప పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంకటరమణా రెడ్డి,తదితరులున్నారు.




## షాద్‌నగర్‌లో గుర్తుతెలియని మహిళ దారుణ హత్య

**- క్లూస్ టీంతో సంఘటన స్థలాన్ని పరిశీలించిన సీఐ ప్రతాప్‌లింగం**

**షాద్‌నగర్, జూలై 11, (ప్రభాతవార్త) :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని హైటెక్ సిటీ కాలనీలో ఓ గుర్తు తెలియని మహిళను ఆభరణాల కోసం దారుణంగా హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. సంఘటన చూసిన స్థానికులు మంగళవారం పోలీసులకు సమాచారం అందజేశారు. దీంతో సీఐ ప్రతాప్‌లింగం క్లూస్ టీంతో సంఘటన స్థలానికి చేరుకొని గుర్తుతెలియని కూలిపోయిన మహిళా మృతదేశాన్ని కనుగొన్నారు. మృతురాలి వయస్సు సుమారు 40 నుంచి 50 సంవత్సరాల మధ్య ఉంటుందని సీఐ ప్రతాప్‌లింగం తెలిపారు. గాయాలతో ఉన్న మహిళ మృతదేహంపై ఎడమ కాలు అంకిలెట్ నరికివేయబడింది, ఎడమ చెవి, ఎడమ వైపు తలనున గాయపరిచిన ఆనవాళ్లు ఉన్నాయని సీఐ తెలిపారు. కొందరు గుర్తుతెలియని నేరస్థులు ఆభరణాల కోసం ఆమెను హత్య చేసి ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. మృతదేహం, నేరస్తుల జాడ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# ఎన్నికల స్టంట్ షురూ..?

**-పాదయాత్రలకు శ్రీకారం**
**-నాలుగు గ్రామాల్లో పాదయాత్ర చేసిన మంత్రి మల్లారెడ్డి**
**-ఉద్దెమర్రిలో సమస్యలపై నిరసనల వెల్లువ**
**-రోడ్లు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలంటూ మంత్రికి మొర పెట్టుకున్న దళితవాడ మహిళలు..**


అద్రాస్‌పల్లి గ్రామంలో మంత్రి మల్లారెడ్డి పాదయాత్ర చేసిన దృశ్యం

**శామీర్‌పేట, జూలై 11, ప్రభాతవార్త**

ఇక త్వరలో అసెంబ్లీ ఎన్నికలు రానున్నందున ఇక ఎన్నికల స్టంట్ షురూ అయిందని చెప్పవచ్చు. గ్రామాల్లో పర్యటించి పాదయాత్రలకు మంత్రి మల్లారెడ్డి ప్రాధాన్యత ఇస్తూ శ్రీకారం చుట్టారు. మూడుచింతలపల్లి మండలంలోని అద్రాస్‌పల్లి, ఉద్దెమర్రి, కేశ్వాపూర్, అనంతారం (నాలుగు) గ్రామాల్లో రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి పాదయాత్ర చేశారు. మంగళవారం ఉదయం మూడుచింతలపల్లి మండలంలోని అద్రాస్‌పల్లిలో, ఉద్దెమర్రిలో, కేశ్వాపూర్‌లో, అనంతారం గ్రామాల్లో మంత్రి మల్లారెడ్డి పర్యటించి వివిధ వార్డులలో పాదయాత్ర చేసి సమస్యలు తెలుసుకున్నారు. అద్రాస్‌పల్లి గ్రామాన్ని దత్తత తీసుకుని సిసి రోడ్ల నిర్మాణం చేపట్టగా సిసి రోడ్డు నిర్మాణంను మంత్రి మల్లారెడ్డి పరిశీలించారు. గ్రామంలో ఆయన పర్యటించి సమస్యలను పరిష్కరించటానికి చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. ఆ తరువాత ఉద్దెమర్రి గ్రామంలో మంత్రి మల్లారెడ్డి పర్యటించి వివిధ వార్డులలో పాదయాత్ర చేసి సమస్యలు తెలుసుకున్నారు. ఉద్దెమర్రి దళితవాడలో (ఎస్సీ బస్తీలో) మంత్రి మల్లారెడ్డి పర్యటిస్తుండగ ఒకేసారి మహిళలు విచ్చేసి మంత్రి ముందు మాకు రోడ్లు లేవని, డ్రైనేజీ కాలువలు లేవని, మాకు ఇళ్లు సరిగ్గా లేవని ఆందోళన వ్యక్తం చేసి నిరసనలు తెలుపుతూ మా సమస్యలను ఎవరు పట్టించుకోవటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి మంత్రి మల్లారెడ్డి హామీ ఇస్తూ బస్తీలో సిసి రోడ్ల నిర్మాణం పనులు చేపడుతామని సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. అదే విధంగ ఖాళీ స్థలాలు ఉన్న వారికి 3లక్షల రూపాయలతో గృహలక్ష్మి పథకం కింద ఇళ్ల నిర్మించటానికి మంజూరు ఇస్తామని తెలిపారు. ఉద్దెమర్రిలో సమస్యలను పరిష్కరిస్తానని మంత్రి మల్లారెడ్డి హామీ ఇచ్చారు. కమ్యూనిటీ హాల్‌ను కూడ నిర్మిస్తామన్నారు. ఆ తరువాత ఉషార్‌పల్లి గ్రామాన్ని సందర్శించి అమ్మవారి ఆలయాన్ని మంత్రి సందర్శించి దర్శించుకున్నారు. కేశ్వాపూర్ గ్రామంలో కోటి రూపాయలతో చేపట్టిన బిటి రోడ్డును, సిసి రోడ్డును మంత్రి మల్లారెడ్డి ప్రారంభించారు. కేశ్వాపూర్ గ్రామంలో స్వంత నిధులతో సిసి రోడ్లు, ఆలయాలు, సంఘాలకు భవనాలు నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఆ తరువాత అనంతారం గ్రామంలోని వివిధ వార్డులలో మంత్రి మల్లారెడ్డి పర్యటించారు. గ్రామ ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ నాలుగు గ్రామాల్లో శిథిలావస్థలో ఉన్న పాత ఇళ్లను కూల్చివేసుకుని గృహలక్ష్మి పథకం కింద 3లక్షల రూపాయలు కొత్త ఇళ్లు నిర్మించుకునేందుకు మంజూరు చేస్తామన్నారు. అదే విధంగ ఆయా గ్రామాలలో సమస్యలను పరిష్కరించటానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అయితే ఇక రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి గ్రామాల్లో పాదయాత్రలు చేస్తుంటే ఇక ఎన్నికల స్టంట్‌గా పలువురు భావిస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున గ్రామాల్లో సమస్యలను తెలుసుకుని పరిష్కరించటానికి గ్రామాల్లో పాదయాత్ర చేస్తూ ప్రాధాన్యత ఇస్తున్నట్లు పలువురు పేర్కొంటున్నారు.

## అంగరంగ వైభవంగా మైసవ్వకు బోనాలు

**-పెద్దేముల్‌లో ఆషాడ బోనాల సందడి**


పెద్దేముల్‌లో బోనాలతో ఊరెగింపుగా వెళుతున్న మహిళలు

**పెద్దేముల్, జులై 11, ప్రభాతవార్త:**

అమ్మా మైసవ్వ తల్లి పిల్లపాపలను సల్లంగా చూడాలని అమ్మవారిని గ్రామస్థులు వేడుకున్నారు.ఆషాడా మాసం పురస్కరించుకొని పెద్దేముల్ మండల కేంద్రంలోని మైసవ్వ ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. మంగళవారం మైసవ్వ తల్లికి మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో ఊరెగింపుగా వెళ్ళి ఆలయ ప్రదక్షిణలు నిర్వహించారు. నైవేద్యాలు సమర్పించి మొక్కులు మొక్కుకున్నారు. అమ్మా మైసవ్వ తల్లి సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. డప్పు డోలు వాయిద్యాల చప్పుళ్ళకు శివసత్తులు పూనకాలతో ఊగిపోయారు. ఆషాడ మాసం సందర్భంగా నిర్వహించిన బోనాలతో పెద్దేముల్‌లో పండుగ వాతవరణం నెలకొంది. బోనాల సందర్భంగా కోహీర్ శీనన్న యువసేన అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## కొల్లాపూర్ సభను ఘన విజయం చేస్తాం

**- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్**


సభ స్థలాన్ని పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**షాద్‌నగర్, జూలై 11, (ప్రభాతవార్త) :**

ఉమ్మడి పాలమూరు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని, ఈనెల 20న కొల్లాపూర్‌లో నిర్వహించే సభను ఘన విజయం చేస్తామని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధిష్టానం ఆదేశాల మేరకు మంగళవారం కొల్లాపూర్ బహిరంగ సభ వేదిక ఏర్పాట్లను జూపల్లి కృష్ణారావుతో కలిసి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఖమ్మం సభ విజయవంతం చేసినట్లుగా అంతకు మించి ఉత్సహంతో కొల్లాపూర్ సభను విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన అన్నారు. ఈనెల 20న నిర్వహించే సభకు ముఖ్యఅతిథిగా జాతీయ నాయకురాలు ప్రియాంకగాంధీ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని, ఈ సభలోనే జూపల్లి కృష్ణారావు మళ్లీ కాంగ్రెస్ పార్టీలో తన అనుచర వర్గాలతో ఘనంగా పార్టీలో చేరబోతున్నారని అన్నారు. ప్రియాంక గాంధీ ఆధ్వర్యంలో జూపల్లికృష్ణారావు మళ్లీ పార్టీలోకి రావడంతో ఉమ్మడి పాలమూరు జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రాబోతుందని అన్నారు. ఇదే సభలో మరో 20 మంది అగ్రనాయకులు సహితం పార్టీలోకి రాబోతున్నారని ఆయన స్పష్టం చేశారు. అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగిస్తుందని, అధికార బీఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేయడం ఖాయమని ఆయన దీమా వ్యక్తం చేశారు. సభ వేదికను పరిశీలించిన వారిలో మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ, ఎర్ర శేఖర్, సంపత్‌కుమార్, ఉబేతుల్లా కొత్వాల్, అభిలాషరావు, దేవరకద్ర శ్రీహరి తదితరులు ఉన్నారు.

## వేల సంఖ్యలో ధరణిలో దరఖాస్తులు పెండింగ్

**-ధరణి రాకతో మరిన్ని సమస్యలతో రైతులు విలవిల**


ధరణి వెబ్‌సైట్ (ఫైల్ ఫోటో)

**మొయినాబాద్, జూలై 11 ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి తెచ్చిన ధరణి వెబ్‌సైట్ మరిన్ని సమస్యలు తెచ్చిపెట్టిందని రైతులు వాపోతున్నారు. ఇప్పటికే వేల సంఖ్యలో ఉన్న దరఖాస్తులు పరిష్కారం కాలేదని, వాటి పరిష్కారానికి సంబంధించి ఎటువంటి నోటీసులు కలెక్టరేట్ నుంచి రాలేదని చెబుతున్నారు. కలెక్టరేట్, తహసీల్దార్ కార్యాలయాల చుట్టు తిరిగి కాళ్లు అరిగిపోతున్నాయి తప్ప సమస్యలు తీరడం లేదని వాపోయారు. ధరణి పుణ్యమా అని పాత పాస్ పుస్తకాల్లో ఉన్న భూములు కంటే, ఎక్కువగానో లేదా తక్కువగానో చూపిస్తున్నాయని అంటున్నారు. భూముల మ్యూటేషన్ జరగక రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. రెండు గుంటలు, ఐదు గుంటలు, అర ఎకరం, ఎకరం భూములు ఉన్న పేద రైతులు మరింత ఇబ్బందిపడుతున్నారు. దరఖాస్తులు ఆన్‌లైన్‌లో మీసేవా ద్వారా చేయడం తప్ప నెలలు, సంవత్సరాలు గడిచినా వాటికి ఆన్‌లైన్‌లో నోటీసులు జనరేట్ కాకపోవడం లేదు. దీంతో తమ చేతిలో ఏమీ లేదని తహసీల్దార్లు, ఆ కార్యాలయ సిబ్బంది చేతులు ఎత్తేస్తున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారు. ధరణితో తాము వేగలేకపోతున్నామని అసహనం వ్యక్తం చేస్తున్నారు. తహసీల్దార్ కార్యాలయానికి వెళితే కలెక్టర్ ఆఫీస్‌కు వెళ్లాలని, అక్కడి వెళితే తహసీల్దార్ ఆఫీస్‌కు వెళ్లాలని చెబుతున్నారు. ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో ఎన్ని ఫిర్యాదులు చేసినా ఫలితం శూన్యమని అంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి తమ దరఖాస్తులకు నోటీసులు జనరేట్ చేయించి ఆయా సమస్యలు పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

## నూతన మండలంతో అభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే

**మాడ్గుల,జూలై11,ప్రభాతవార్త:-**

నూతన మండలంతో అభివృద్ధి సాధ్యం అవుతుందని కల్వకుర్తి శాసన సభ్యులు గుర్క జైపాల్‌యాదవ్ అన్నారు.మంగళవారం ఆయన నివాసంలో ఏర్పటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొంత మంది కావలని పనిగట్టుకొని ఇర్విన్ మండలంపై విషపూరితమైన ప్రచారం చేస్తున్నారన్నారు.నూతన మండలం ఆయితే నాగర్ కర్నూల్ జిల్లా కలుపుతారని విషప్రచారం చేసి అపోహాలు గురి చేస్తున్నారన్నారు.వాటిని ప్రజలు నమ్మొదన్నారు.ప్రభుత్వం ప్రకటించిన ప్రతి గ్రామం రంగారెడ్డి జిల్లాలోనే కొనసాగుతుందన్నారు.మొసపూరితమైన ప్రచారాని నమ్మొద్దన్నారు.కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి అడుకుంటుందని ప్రధానమంత్రి రాజ్యాంగానికి కట్టుబడి ఉండకుండా ఒక్కొక్క రాష్ట్రన్ని ఒకలా చూస్తున్నారని అన్నారు.ప్రధాన మంత్రి 2014లో ప్రపంచ బ్యాంకులలో ఉన్న నల్లధనం తీసుకొచి జనధన ఖాతలు తెరిపించి ప్రతి ఒక్కరి ఖాతలలో వేస్తానని అన్నారు. తొమ్మిది సంవత్సరాలు పూర్తి ఆయిన ఒక్కరి ఖాతలో వేయాలేదు అన్నారు.వివిధ జాతియ బ్యాంకులో అప్పులు చేసిన విజయ్ మాల్యా,లలిత్‌మోది వంటివారు విదేశారు పారిపోతే వారి అప్పులను కట్టిన ఘనత ప్రధానమంత్రి మోది అన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే కుంభకోణాల పార్టీ అన్నారు.

## వినాయకనగర్ కాలనీవాసులు, మంత్రి మధ్య వాగ్వాదం


మంత్రి మల్లారెడ్డిని ప్రశ్నించిన కాంగ్రెస్, బిజెపి నాయకులు

**మేడ్చల్, జులై 11. ప్రభాతవార్త :**

మేడ్చల్‌లో మంత్రి మల్లారెడ్డి పర్యటన సందర్భంగా మంగళవారం కాంగ్రెస్, బిజెపి నాయకులకు మంత్రికి తుమ్మ చెరువు విషయంలో తీవ్ర వాగ్వివాదం నెలకొంది. మేడ్చల్‌లో అభివృద్ధి పనుల శంఖుస్థాపనలకు విచ్చేసిన మంత్రిని పట్టణంలోని వినాయక నగర్ కాలనీకి చెందిన కాలని కమిటి నాయకులతో పాటు పట్టణానికి చెందిన కాంగ్రెస్, బిజెపి నాయకులు కలిసి మేడ్చల్ తుమ్మ చెరువు వర్షాకాలంలో పొంగి పొర్లితుండటంతో తాము ఎదుర్కొంటున్నామని తెలిపారు. నీరు ఇండ్లలోకి వచ్చి చేరుతుందని, ఈ సమస్యను ఎలాగైన పరిష్కరించాలని కోరుతూ ఈ సందర్భంగా వినతి పత్రం సమర్పించారు. ముందుగా మంత్రి సానుకూలంగానె స్పందించి వారి కోరిక మేరకు సమస్యను తీరుస్తామని చెప్పినా అనంతరం తనకు ఫిర్యాదు చేయడానికి వచ్చిన వారు ప్రతి పక్ష నాయకులని తేలడంతో ఆగ్రహనికి గురయ్యారు. గతంలో మురికి కుంటగా మారిన తుమ్మచెరువును శుద్ధి చేయడానికి తాము ఆదేశాలు జారి పని ప్రారంభించినా దానిని కొంతమంది ప్రతిపక్ష నాయకులు అడ్డుకుని నీరును కాలీ చేయకుండా చేశారని అన్నారు. మురికి నీరు సమస్య తీవ్రతరమొవడమే కాకుండా వర్షాకాలం నీరు పెరిగి దుర్గందంగా మారిన చెరువు నీరు బయటకు ఎలా వెళ్లాలని, దానికి పైపు లైను వేయాలని కోరడం ప్రతి పక్ష నాయకుల తెలివితక్కువ తనానికి నిదర్శనమని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టి హయంలో ఆ నాయకులు ఏం చేశారని, కాంగ్రెస్ నాయకులకు ఏమి తెలియదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఇరు వర్గాల మధ్య వాగ్వివాదం జరుగగా పోలీసులు రంగప్రవేశం చేసి నాయకులను అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వినాయక్ నగర్ కాలనీ 2 అధ్యక్షుడు వేముల శ్రీనివాస్‌రెడ్డి, కాలనీ, ఆయా పార్టీల నాయకులు కొమురవెల్లి పాండు, ప్రతాప్, సుదర్శన్‌రెడ్డి, పున్నారావు, శైలేందర్, శ్రీనివాస్‌గౌడ్, రాజు గౌడ్, మహేందర్‌రెడ్డి, మల్లేష్, రామచంద్ర గుప్తా, కొండల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అంజనేయులు గుప్తా, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## జంతు నియంత్రణ కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్


నాగారంలో జంతు నియంత్రణ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్యా

**కీసర,జులై11,ప్రభాతవార్త:**

నాగారం మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న జంతు నియంత్రణ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్యా మంగళవారం పరిశీలించారు.అనంతరం చెత్త సేకరణ కేంద్రంలో తడి చెత్త,పొడి చెత్త ఏ విదంగా వేరువేరు చేస్తున్నారో పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వాణిరెడ్డి,డిఈఈ సుదర్శనం తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ మునిగిపోయే నావలాంటిది

**-టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి హరివర్ధన్‌రెడ్డి**


పోతాయిపల్లిలో కాంగ్రెస్ పార్టీ 15వ వార్డు కమిటీ ఎన్నిక అభినందన సభలో మాట్లాడుతున్న టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి,పాల్గొన్న మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు

**శామీర్‌పేట, జూలై 11, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీ మునిగిపోయే నావాలాంటిదని, ఇక తెలంగాణ రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని పోతాయిపల్లిలో (15వ వార్డు) కాంగ్రెస్ వారు కమిటీకి ఎన్నికైన వారికి తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్‌రెడ్డి, 15వ వార్డు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చింతల బల్వంత్‌రెడ్డిల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ అభినందన సభలో వార్డు కాంగ్రెస్ కమిటీకి ఎన్నికైన వివిధ కాంగ్రెస్ పదవుల్లో ఉన్న సభ్యులను ఆయన ఘనంగ సన్మానించారు. ఈ సందర్భంగ జరిగిన సమావేశంలో హరివర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి మంచి ఆదరణ లభిస్తుందని, వచ్చె ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం తధ్యమన్నారు. ఏఐసిసి నాయకురాలు సోనియగాంధీ, అధ్యక్షులు మల్లిఖార్జున్‌ఖర్గే, రాహుల్‌గాంధీ,ప్రియాంకగాంధీ, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల హామీలతో కాంగ్రెస్ పార్టీ అటు దేశంలో, ఇటు రాష్ట్రంలో అధికారంలోకి రానుందని ఆయన అన్నారు. బిజెపి,బిఆర్ఎస్‌లకు ప్రజలు గుణపాఠం చెబుతారని హరివర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి పద్మ, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ తుంకి బిక్షపతి, మున్సిపల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మురళీగౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌యాదవ్, పలువురు కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమ్మెపై మంత్రి సమీక్షించి పరిష్కరించాలి: ఎంపిపి

**-సమ్మెకు బిజెపి సంఘీభావం..భోజనాలు ఏర్పాటు**


ఘట్‌కేసర్ మండల కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె దిక్షా శిభిరంలో కూర్చున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, బిజెపి అధ్యక్షులు ప్రవీణ్‌రావు తదితరులు

**ఘట్‌కేసర్, జూలై 11, ప్రభాతవార్త:**

గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు మంత్రి మల్లారెడ్డి వెంటనే చర్చలు జరపాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు-ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ మండల కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులకు మంగళవారం బిజెపి మండలశాఖ అధ్యక్షులు చలువాది ప్రవీణ్‌రావు ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్ ఏనుగు కావేరి, రాష్ట్ర కార్యవర్గసభ్యురాలు-ఎంపిటిసి సభ్యురాలు కొమ్మిడి శోభారాణి, సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి తదితరులు వచ్చి దిక్షా శిభిరాన్ని సందిర్శించి కార్మికులతో పాటు కుర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వైఎస్ రెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో సమ్మె చేస్తున్న కార్మికులకు భోజనాలు ఏర్పాటు చేసి వారికి ఆహారం వడ్డించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు కార్మికులతో కూర్చొని సహపంక్తి బోజనాలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్ల తరబడి గ్రామపంచాయతీల్లో వెట్టిచాకిరి చేస్తున్న కార్మికుల బతుకులు దయనీయస్థితిలో ఉన్నాయన్నారు. ఒక్క రోజు కార్మికులు పనిచేయకుంటే గ్రామాల్లో పారిశుద్యం అధ్వాన్నంగా తయారవుతుందని వారి సంక్షేమాన్ని ప్రభుత్వం పట్టించుకొని సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు. కార్మికశాఖ మంత్రి కార్మికుల సమస్యలపై అధికారులతో సమీక్షించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సి ఉండగా ఆయన పట్టించుకోకపోవడం మంత్రి నిర్లక్ష్యవైఖరికి నిదర్శనమన్నారు. కోవిడ్ విపత్కర సమయంలో కార్మికులు తమ ప్రాణాలకు తెగించి పారిశుద్య విధులు నిర్వహించి ప్రజలకు సేవలు అందించారని వారి సంక్షేమాన్ని సర్కార్ విస్మరించకూడదన్నారు. టీజేఎస్ రాష్ట్ర నాయకులు మారం లక్ష్మారెడ్డి వచ్చి కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షులు విప్పర్ల హనుమాన్, మండల ప్రధానకార్యదర్శులు కొటగిరి ప్రభంజన్‌గౌడ్, రాచకట్ల శ్రీశైలం, మహేశ్, బొక్క రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు సాల్వేరు రఘు, ఎఐటీయూసీ నాయకులు జయచంద్ర, ఈశ్వర్, సీఐటియూ కార్యదర్శి సబిత, మాజీ ఉపసర్పంచ్ కొమ్మిడి దామోదర్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు పిట్టల రాజు, నాయకులు ఏనుగు మశ్చేంధర్‌రెడ్డి, బసవ రాజుగౌడ్, ప్రవీణ్‌రెడ్డి, లాలయ్య, మధుసూధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటింగ్ యంత్రాలపై ఓటర్లకు అవగాహన

**బొంరాస్‌పేట్,జూలై11,ప్రభాతవార్త :**

బొంరాస్‌పేట్ మండల పరిధిలోని మదన్‌పల్లి గ్రామంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటింగ్ యంత్రాలపై ఓటర్లకు అవగాహన కార్యక్రమాన్ని ఉపతహసీల్దార్ కావలి రవి నిర్వహించారు.మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాలలో ప్రతి రోజు ఉదయం 8గంటల నుండి 12గంటల వరకు,మధ్యాహ్నం 2గంటల నుండి 6గంటల వరకు ఓటింగ్ యంత్రాలపై మాక్ పోలింగ్ ద్వార ఓటర్లకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఓటర్లు,సిబ్బంది పాల్గోన్నారు.


ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

## కీసర-3 గ్రామ సంఘం వివోఎ సస్పెండ్ : డిఆర్‌డిఓ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూలై 11, ప్రభాతవార్త**

కీసర మండల సిసిని, కీసర-3 గ్రామ సంఘం వివోఏలను ఇద్దరిని నిధుల దుర్వినియోగం కింద సస్పెండ్ చేసినట్లు డిఆర్‌డిఓ పద్మజారాణి పేర్కొన్నారు. మంగళవారం వారిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఆమె జారీ చేశారు. అయితే డిఆర్‌డిఓ ఆదేశాల మేరకు డిపిఎం ఐబి లు ఈ నెల 28వ తేదీన కీసర మండల సమాఖ్యలో, కీసర గ్రామ సంఘాలు, ఎస్‌బిఐ కీసర బ్రాంచ్‌లను సందర్శించి విచారించారు. డిపిఎం ఐబి విచారణ ఆధారంగ కీసర మండలం, కీసర గ్రామపంచాయతీలోని కీసర-3 గ్రామ సంఘం వివోఎ లావణ్య తన సంఘమైన నటరాజ్ సంఘం సభ్యుల సంతకాలు ఫోర్జరీ చేసి లక్ష రూపాయలు డ్రా చేసిన విషయంను అట్టి డబ్బులు సరిత సిసి తన అవసరాల కోసం వాడుకుని తిరిగి చెల్లించటం జరిగింది. ఈ విషయంలో నిధుల దుర్వినియోగం కింద కీసర మండలం సిసి సరితను, కీసర గ్రామ పంచాయతీ పరిధిలోని కీసర-3 గ్రామ సంఘం వివోఎ లావణ్యలను సస్పెండ్ చేసినట్లు డిఆర్‌డిఓ పద్మజారాణి ఉత్తర్వులు జారీ చేసి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## పాఠశాలలో గ్రంథాలయాన్ని ప్రారంభించిన చైర్మన్



పాఠశాలలో గ్రంథాలయాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి

**మేడ్చల్, జూలై 11. ప్రభాతవార్త ః**
గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గుండ్లపోచంపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల గ్రంథాలయాన్ని మంగళవారం మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రాధానోపాధ్యాయుడు రంగాచారీ, ఉపాధ్యాయులు గోపీనాథ్, రవికుమార్, ప్రేమ్‌కుమార్, అనిల్ కుమార్,మోహన్‌కుమార్,లక్ష్మీ వేదనాయకి,రాజారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల ధర్నాకు బిఎస్‌పి మద్దతు



గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు పలికిన బిఎస్‌పి నాయకులు

**మేడ్చల్, జూలై 11. ప్రభాతవార్త ః**
రాత్రనకా, పగలనకా కష్టపడి పని చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బిఎస్‌పి మండల అధ్యక్షుడు సత్యం డిమాండ్ చేశాడు. మేడ్చల్‌లోని ఎంపిడిఓ కార్యాలయం ముందు మేడ్చల్ మండలంలోని వివిధ గ్రామ పంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెకు బిఎస్‌పి పార్టి మద్దతు పలికింది, ఈ కార్యక్రమంలో బిఎస్‌పి మేడ్చల్ నియోజకవర్గ అధ్యక్షుడు జంగయ్య, జిల్లా అధ్యక్షుడు రవీందర్ నాయక్, మహమ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నేతలు కృషి చేయాలి

**-బీ బ్లాక్ అధ్యక్షుడు మహేశ్ గౌడ్**

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 11, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు కొత్తగా నియమితులైన నాయకులు కృషి చేయాలని నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేశ్ గౌడ్ అన్నారు. మేడ్చల్ జిల్లా ఓబీసీ సెల్ వైస్ చైర్మన్‌గా పోచారం మున్సిపల్‌కు చెందిన వరికుప్పల రమేశ్, పోచారం మున్సిపల్ ఓబీసీ సెల్ కన్వీనర్‌గా శాంత కుమార్‌ను నియమించినట్లు తెలిపారు. ఈ మేరకు నియమాకపు పత్రాలను మంగళవారం బీ బ్లాక్ అధ్యక్షుడితో పాటు పోచారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిలు సంయుక్తంగా కలిసి అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేశ్ యాదవ్, ఉపాధ్యక్షుడు డి. దేవేందర్ ముదిరాజ్, జిల్లా చేనేత విభాగపు అధ్యక్షుడు బోనకుర్తి నరేందర్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు నానావత్ సురేశ్ నాయక్, పోచారం మున్సిపల్ ఎస్‌టీఎస్సీ సెల్ అధ్యక్షుడు ఏర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా పరికరాల పంపిణీ



అవుశాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆటవస్తువులు విరాళంగా అందజేసిన వీబీఐటీ ఇంజినీరింగ్ కళాశాల ప్రతినిధులతో సర్పంచ్ వై. కావేరి

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 11, ప్రభాతవార్త:**
మండలంలోని అవుశాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వీబీఐటీ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం మంగళవారం ఆట వస్తువులను విరాళంగా అందజేసినట్లు సర్పంచ్ వై. కావేరి తెలిపారు. తమ విజ్ఞప్తి మేరకు ఇంజినీరింగ్ కళాశాల వారు విద్యార్థులు ఆడుకోవడానికి ఆట పరికరాలు విరాళంగా అందజేయడం పట్ల కళాశాల యజమాన్యానికి సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్, ప్రధానోపాధ్యాయులు రవి, స్థానిక నాయకులు వై. మశ్చేందర్ రెడ్డి, కంచర్ల వెంకట్ రెడ్డి, గుమ్మడి ప్రవీణ్, వీబీఐటీ కళాశాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న గ్రామపంచాయతీ వర్కర్స్ సమ్మె



శామీర్‌పేట మండల కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహంకు మెమొరాండం అందజేసిన నాయకుల దృశ్యం

**శామీర్‌పేట, జూలై 11, ప్రభాతవార్త**
గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె కొనసాగుతుంది. 6వ రోజున మంగళవారం శామీర్‌పేట మండల కార్యాలయం వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహంకు మెమొరాండం గ్రామపంచాయతీ వర్కర్స్ నాయకులు పాల్గొని అందజేసి నిరసనలు తెలియజేశారు. గ్రామపంచాయతీ వర్కర్స్‌కు మండల సిపిఎం నుంచి వై.ఎల్లయ్య, అలియాబాద్ ఎంపిటిసి కె.అశోక్, సిఐటియు మండల నాయకులు ఎం.కిష్టప్ప, నాయకులు సుధాకర్, ముత్యాలు, ఎఐఎఫ్‌టియు శివబాబు, మల్లేశ్, లక్ష్మి, బిఎస్‌పి నుంచి బానోత్ రవీంద్ర నాయక్, చీర్యాల జంగయ్య, జెఎసి నాయకులు శ్రీనివాస్, ఉన్నికృష్ణన్, జయచంద్ర, నర్సింహ్మ, జిపి వర్కర్స్ పెంటమ్మ, పోచయ్య, పర్శరాములు, కిష్టమ్మ, లావణ్య, కమలమ్మ, నర్సింహ్మ, లక్ష్మయ్య, రషీద, మల్లేశ్, సుగుణ, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమా కొరకు దరఖాస్తుల స్వీకరణ

**-మండల వ్యవసాయ అధికారి రమేశ్**

**శామీర్‌పేట, జూలై 11, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భీమా పథకం కొరకు ధరఖాస్తులు చేసుకోవాలని శామీర్‌పేట మండల వ్యవసాయ అధికారి రమేశ్ కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుంచి రైతుభీమా పథకాన్ని అమలు చేస్తుందన్నారు. రైతు ఏ కారణం చేతనైనా మరణించినచో వారి కుటుంబానికి బాసటగా నిలవటానికి నామిని ఖాతాలో 5లక్షల రూపాయలు జమ చేయటం జరుగుతుందన్నారు. 18-59సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న వారు అర్హులని అన్నారు. ఇది వరకు భీమా ఉన్న వారు మళ్లీ ధరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. గత సంవత్సరం జూన్ 2022నుంచి 18జూన్ 2023వరకు ధరణిలో రిజిష్ట్రేషన్ చేసుకున్న రైతులు ఇంతకు ముందు పట్టాదారు పాసుపుస్తకం ఉండి ఇదివరకు భీమా చేసుకోని వారు మాత్రమే ధరఖాస్తు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. నామినేషన్ ఫారం, పట్టాదారు పాసు బుక్, ఆధార్‌కార్డు, రైతు నామిని ని సమర్పించాల్సి ఉంటుందన్నారు. రైతు వేధికలో కాని, ఎఇఒ గ్రామానికి వచ్చినపుడు గాని ధరఖాస్తులు 1ఆగస్టు 2023వరకు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు ఎంపిపి, జడ్పీటిసి, సర్పంచులు, ఎంపిటిసిలు, రైతుబంధు సమితి అధ్యక్షులు, సభ్యులు సొసైటీ చైర్మన్, డైరక్టర్లును, రైతులను వ్యవసాయ శాఖ ద్వారా రైతుభీమా కోసం ధరఖాస్తులు చేసుకోవాలని రైతులను ప్రోత్సహించాలని శామీర్‌పేట మండల వ్యవసాయ అధికారి రమేశ్ సూచించారు.

# యాదగిరియాదవ్ చెబితినే ఎంపిపిగా శ్రీనివాస్‌గౌడ్‌కు మద్దతు

**-అబ్బసానిపై బీఆర్ఎస్ అవాస్తవాలు..ఆర్ఓబీ పూర్తయ్యేదాకా పోరాటం**
**-చేసిన మేలు మరువద్దు..బండారికి కాంగ్రెస్ నేతల హితవు**
**-నిర్వాసితులకు నష్టపరిహారం పెంచి 2బిహెచ్‌కె ఇవ్వాలి**



ఘట్‌కేసర్‌లో మాట్లాడుతున్న మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు మహేశ్‌గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు ముత్యాలుయాదవ్

**ఘట్‌కేసర్, జూలై 11, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ రైల్వేవంతెన నిర్మాణం విషయంలో మొదటినుంచి పోరాటం చేస్తున్న మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్‌పై మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్ తప్పుడు ఆరోపణలు చేయడం తగదని కాంగ్రెస్‌పార్టీ మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్‌లు పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ పటేల్‌నగర్‌లోని ఆర్యవైశ్యకళ్యాణ మండపంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఎంపిపి ఎన్నిక విషయంలో అబ్బసాని తనకు ఏలాంటి సహకారం ఇవ్వలేదని బండారి శ్రీనివాస్‌గౌడ్ చేసిన వ్యాఖ్యలు అవాస్తవమన్నారు. కాంగ్రెస్, బిజెపి, టీడీపీ ఎంపిటీసీల మద్దతుతోనే బండారి శ్రీనివాస్‌గౌడ్ ఎంపిపిగా ఎన్నిక అయ్యారని ఇప్పుడు ఆయనతో సన్నిహితంగా ఉంటున్న మేకల నర్సింగ్‌రావు, బేతాల నర్సింగ్‌రావులు ఆయన మద్దతు ఇవ్వకుండా టిఆర్ఎస్‌కు చెందిన బద్రినారాయణకు మద్దతు ఇచ్చారన్న విషయం మరచిపోవద్దన్నారు. అప్పటి ఎమ్మెల్యే ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి బండారి శ్రీనివాస్‌గౌడ్ ఎంపిపి కాకుండా ప్రయత్నించగా మాజీ ఎమ్మెల్యే కెఎల్ఆర్ సహకారంతో కాంగ్రెస్ ఎంపిటిసిల ద్వారా శ్రీనివాస్‌కు మద్దతు ఇవ్వడం జరిగిందని, ఘట్‌కేసర్ ఎంపిటిసి సభ్యురాలు మామిండ్ల సరిత ముత్యాలుయాదవ్ అప్పటి సర్పంచ్ యాదగిరియాదవ్ చెబితేనే బండారికి మద్దతు ఇచ్చారని గుర్తు చేశారు. ఆర్ఓబీ నిర్మాణంలో మంత్రి మల్లారెడ్డి గత సంవత్సరం యాదగిరియాదవ్ దీక్ష చేయగా 3 నెలల్లో వంతెన పూర్తి చేస్తామని హామీ ఇచ్చి 11 నెలలు గడుస్తున్నా పనులు చేపట్టకపోవడంతోనే బీఆర్ఎస్‌పార్టీకి రాజీనామా చేసి పార్టీలకతీతంగా పోరాటం చేస్తున్నారని ఆయనకు కాంగ్రెస్‌పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని వారు స్పష్టం చేశారు. మంత్రి తన నియోజకవర్గంలోని ఘట్‌కేసర్ వంతెనకు ప్రభుత్వం నుంచి రూ.30 కోట్లు కూడా మంజూరు చేయించలేని అసమర్థుడిగా ఉన్నారని, ఆర్ఓబీ పూర్తయ్యే వరకు అన్ని వర్గాలతో కలిసి పోరాటం కొనసాగిస్తామని వారు తెలిపారు. ఈసమావేశంలో కాంగ్రెస్‌నాయకులు సురేశ్‌నాయక్, రమేశ్, వెంకటేశ్‌లు పాల్గొన్నారు.

## జిఓ 8 ప్రకారం వేతనాలు చెల్లించాలి

**కొండపాక, జూలై 11, ప్రభాతవార్త :** మధ్యాహ్న భోజన కార్మికులకు జూన్ 20 నుండి మెనూకు కొత్త బడ్జెట్‌ను కేటాయించి అమలు చేయాలని సిఐటియు జిల్లా నాయకుడు అమ్ముల బాల్‌నర్సయ్య ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఎంఈఒ కార్యాలయం ముందు రెండవ రోజు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రకటించిన విధంగా జిఒ నెంబర్ 8 ప్రకారం కార్మికులకు వేతనాలు ఇవ్వలన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు గుడ్లను అందించడానికి అదనంగా బడ్జెట్ కేటాయించాలన్నారు. కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వలని, మధ్యాహ్న భోజన నిర్వహణను స్వచ్ఛంద సంస్థలకు అప్పగించ వద్దన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలను పెంచాలని కోరారు. అక్రమ తొలగింపులను అరికట్టాలని, రాజకీయ వేదింపులను ఆపాలని, ప్రమాద బీమా, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ నెల 12న కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కొమ్ము నర్సింలు, బుడిగె నర్సింలు, అంజనేయులు, మల్లేశం, పంజా శ్రీనివాస్, బాల్‌నర్సయ్య, బైరెడ్డి లీల, రేణుక, మల్లవ్వ, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమాకు దరఖాస్తుల స్వీకరణ

**కొండపాక, జూలై 11, ప్రభాతవార్త :** రైతు బీమా పథకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎఒ ప్రియదర్శిని మంగళవారం తెలిపారు. జూన్ 18, 2023 వరకు పట్టా పాస్ బుక్‌లు వచ్చి ఇప్పటి వరకు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోనివారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల మధ్య వయస్సు కలవారు మాత్రమే దరఖాస్తు చేసుకొవడానికి అర్హులన్నారు. ఆగస్టు 8 వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఇది వరకు దరఖాస్తు చేసుకున్న వారు ఎవైన మార్పులు చేయలనుకుంటే సంబంధిత ఎఈఒను సంప్రదించాలని తెలిపారు. బ్యాంకు పాస్ బుక్, పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్స్, రైతు బీమా ఫారమ్‌ను జత చేసి పట్టా పాస్ బుక్ ఉన్న వారే ఎఈఒను కలిసి అందజేయాలని సూచించారు.

## విద్యార్థులకు అందని నోట్ బుక్‌లు, డ్రెస్సులు




మాట్లాడుతున్న ఎఐఎస్ఎఫ్ నాయకులు

**సిద్దిపేట రూరల్, జూలై 11, ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు నేటికీ నోట్ బుక్‌లు, డ్రెస్‌లు, షూలు పంపిణీచేయలేదని తక్షణమే పంపిణీ చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడారు. పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడిచిపోతున్న విద్యార్థులకు నోట్ బుక్‌లు, దుస్తులు, షూ అందించలేదన్నారు. అధికారులు సైతం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే విద్యార్థులకు నోట్‌బుక్‌లు, దుస్తులు, షూలు పంపిణీ చేయాలని లేనియెడల అందోళనలు చేస్తామన్నారు.కార్యక్రమంలో సంగెం మధు, రామగళ్ల నరేష్, చిట్యాల శేఖర్, కార్తిక్, సుమన్, పవన్, నితిన్ పాల్గొన్నారు.

## ప్రతి నెల 1వ తేదీన వేతనాలు చెల్లించాలి



నిరసన వ్యక్తం చేస్తున్న విద్యుత్ ఉద్యోగులు

**సిద్దిపేట రూరల్, జూలై 11, ప్రభాతవార్త :** రాష్ట్రంలో నిరంతరం విద్యుత్‌ను అంతరాయం లేకుండా వివిధ స్థాయిలో కష్టపడి ప్రజలకు సేవలు అందిస్తున్న విద్యుత్ అధికారులకు సకాలంలో వేతనాలు అందించకుండా ఇబ్బందులకు గురి చేయడం సరికాదని ప్రతి నెల 1వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని టిఎస్ఎస్‌పిడిసిఎల్ కంపెనీ అధ్యక్షులు చంద్రారెడ్డి, టిఎస్ యుఈఈయు-సిఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటం మధు, సిఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి రవికుమార్‌లు డిమాండ్ చేశారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ యూనియన్, సీఐటీయూ అధ్వర్యంలో ప్రతి నెల 1వ తేదీన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిద్దిపేట విద్యుత్ డివిజన్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల 1వ తేదీలోపు వేతనాలు చెల్లించకుంటే పెద్ద యెత్తున అందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో అశోక్, నాగేందర్‌రెడ్డి, గౌటే భాస్కర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాములను దర్శించుకున్న ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి

**జగదేవ్‌పూర్, జూలై 11 (ప్రభాతవార్త):**
మండల పరిధిలోని జంగంరెడ్డిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఇటీవల నూతన విగ్రహ ప్రతిష్ట చేయగా మంగళవారం మండల పూజ నిర్వహించగా ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి పాల్గొని శ్రీ సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఎమ్మెల్సీకి ఆలయ పూజారులు, స్థానిక సర్పంచ్ దుబ్బాక కుమార్ స్వాగతం పలికి స్వామివారి శేష వస్త్రంతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామునిబండ ఆలయం పురాతనమైనదని, కోరిన కోరికలు ఇట్టే తీరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా పిఆర్‌టియు సంఘం అధ్యక్షుడు ఆదరాసుపల్లి శశిధర్‌శర్మ, ప్రధాన కార్యదర్శి పంతం వెంకటరాజం, పత్రికా సంపాదక వర్గ సభ్యుడు ఊడెం జైపాల్‌రెడ్డి, కొండపాక మండల పిఆర్‌టియు ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు నర్సింహ్మారెడ్డి, అర్చకులు వెంకటరమణ పాల్గొన్నారు.

## డ్రైనేజీ, నీటి సౌకర్యం కల్పించాలని వినతి



ఘట్‌కేసర్ మున్సిపల్ కమీషనర్ వేమనరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కౌన్సిలర్ శశికళ దేవేందర్, కాలనీవాసులు

**ఘట్‌కేసర్, జూలై 11, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపల్ 10వ వార్డు పరిదిలోని సోనా మెడో కాలనీకి మంచినీరు, డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని కాలనీ వాసులు మున్సిపల్ కమీషనర్ వేమనరెడ్డి/చైర్‌పర్సన్ పావనియాదవ్‌లను వినతి పత్రం అందజేశారు. ఈమేరకు 10వ వార్డు కౌన్సిలర్ బర్ల శశికళ దేవేందర్ ఆధ్వర్యంలో కాలనీవాసులు మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ వేమనరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. సంస్కృతి కళాశాల వద్ద సోనా మెడో కాలనీలో ఇళ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న వారు మంచినీరు, భూగర్భడ్రైనేజీ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. ఇంటి పన్నులు సకాలంలో చెల్లిస్తున్నామని కానీ తమకే మున్సిపల్ నుంచి ఏలాంటి సదుపాయాలు కల్పించడం లేదని తెలిపారు. కౌన్సిలర్ శశికళ తమ కాలనీలో డ్రైనేజీ, నీటి వసతి ఏర్పాటు చేస్తామని ఇంకా పనులు చేయడం లేదని వారు వాపోయారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కాలనీలో ప్రజలకు కావాల్సిన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు నిరంజన్, సంతోష్, శ్రావణ్, శ్రీహరిగౌడ్, నాగేశ్వరరావు, శేషగిరి కోరారు.

## మధ్యాహ్న భోజనం పెండింగ్ బిల్లులు చెల్లించాలి




ఘట్‌కేసర్ ఎంఆర్‌సీ ముందు నిరసన వ్యక్తం చేస్తున్న మధ్యాహ్నభోజన కార్మికులు

**ఘట్‌కేసర్, జూలై 11, ప్రభాతవార్త:**
ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న బోజనం వండుతున్న నిర్వహకులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని సీఐటియూ మండల కార్యదర్శి సబిత డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్‌లోని మండల విద్యావనరుల కేంద్రం ముందు మంగళవారం మధ్యాహ్నభోజన కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. భోజన కార్మికులు చేపట్టిన సమ్మె రెండో రోజు టోకెన్ సమ్మెలో సిఐటియు ఆధ్వర్యంలో బిల్లుల మంజూరు కోసం ఆందోళనకు దిగారు. భోజన కార్మికులకు రూ.2 వేలు పెంచుతున్నామని సీఎం కేసీఆర్ ప్రకటించినా అమలు చేయడం లేదని, భోజనం వండిన కార్మికులకు మార్చి 2022 నుంచి పెంచిన వేతనాలను చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న భోజన బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో భోజన కార్మికుల యూనియన్ అధ్యక్షులు శ్రీను, పుష్పజ్యోతి, రజిత, ధనలక్ష్మి, లావణ్య, మంజుల, హేమలత, నర్సమ్మ, ప్రేమలత, సంతోష, బాలమణి, వరలక్ష్మి పాల్గొన్నారు.

## మండలంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**బెజ్జంకి, జూలై 11, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి రైతుల పట్ల అనుచిత వ్యాఖ్యాలు చేయడం సిగ్గుచేటని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి అధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు కరెంటు కోతలు లేకుండా 24 గంటలు ఉచిత విద్యుత్‌ను అందిస్తూ రైతుల అర్థికాభివృద్ధికి కృషి చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి రైతుల పట్ల అనుచిత వ్యాఖ్యాలు చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో రైతులు కరెంటు కోసం అనేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్, తిరుపతి, రాజయ్య, శ్రీనివాస్, మోహన్, శేఖర్ బాబు, రాజు, బాలనర్సు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమ్మె చట్టబద్ధమైనదే

**సిద్దిపేట రూరల్, జూలై 11, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని చేపట్టిన నిరవధిక సమ్మె చట్టబద్దమైన సమ్మె అని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారంతో 6వ రోజుకూ చేరుకుంది. ఈ సందర్భంగా పట్టణంలోని బిజెఆర్ చౌరస్తా నుంచి పాత బస్టాండు అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాత బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగం కార్మికులను బెదిరింపులకు గురి చేసి సమ్మెను విచ్చిన్నం చేయడానికి కుట్రలు చేస్తుందన్నారు. గ్రామ పంచాయతీ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వమే వెంటనే పరిష్కరించాలని సమస్యలు పరిష్కరించే వరకు సీఐటీయూ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల యూనియన్ జెఎసి నాయకులు తునికి మహేష్, రాయనర్సు, లక్ష్మీ, రాజవ్వ పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

**కొహెడ, జూలై 11, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని కొహెడ గ్రామానికి చెందిన 5 గురు లబ్దిదారులకు సిఎం కెసిఆర్ సహాయ నిధి నుంచి హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ ప్రత్యేక చొరవతో చెక్కులు వచ్చినట్లు పిఏసిఎస్ చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం దాసరి సాయితేజ రూ.16,000. దానబోయిన పద్మకు రూ.14,000, కందాల కలకు రూ.20,000 గోవిందు చంద్రకళకు రూ.30,000 ఒరుగల రేణుకకు రూ.31,000ల చొప్పున చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో జగన్‌రెడ్డి, గాజుల రమేష్, పరుశరాములుగౌడ్, బండ వెంకటస్వామి, జాలిగాం శంకర్, బబ్బూరు శ్రీనివాస్, ఉల్లెంగుల లింగాచారి, బండ లక్ష్మణ్ పాల్గొన్నారు.

## పశువైద్యకేంద్రాలకు ఉచితంగా ఫ్రిడ్జిల పంపిణీ



ఉద్దెమర్రిలోని పశువైద్య కేంద్రంనకు డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి ఫ్రిడ్జిని ఉచితంగ మంత్రి మల్లారెడ్డి సమక్షంలో అందజేసిన దృశ్యం

**శామీర్‌పేట, జూలై 11, ప్రభాతవార్త**
ఉద్దెమర్రి, మూడుచింతలపల్లి గ్రామాల్లో ఉన్న పశువైద్య కేంద్రాలకు (రెండు) ఫ్రిడ్జిలను ఉచితంగ అందజేసినట్లు డిసిఎంఎస్ వైస్‌చైర్మన్,శామీర్‌పేట సొసైటీ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రి గ్రామాన్ని మంత్రి మల్లారెడ్డి పర్యటించినందున మంత్రి సమక్షంలోనే ఆయా గ్రామాల పశువైద్యుల కోరిక మేరకు పశువైద్య కేంద్రాలకు డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి విరాళంగ ఫ్రిడ్జిలను అందజేసినట్లు వివరించారు. పశువైద్య కేంద్రంలో మందుల స్టోర్ కోసం ఫ్రిడ్జిలు లేనందున వైద్యుల సూచనలు, కోరిక మేరకు విరాళంగ ఫ్రిడ్జిలను అందజేసినట్లు ఆయన వివరించారు. తన పుట్టిన రోజును పురస్కరించుకుని సేవా భాగంగ పశువైద్యకేంద్రాలకు ఫ్రిడ్జిలను మంత్రి మల్లారెడ్డి సమక్షంలో తాను అందజేయటం సంతోషంగ ఉందన్నారు. రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి ఆర్.మధుకర్‌రెడ్డి చేత కేక్‌ను కట్ చేయించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు అందజేశారు. శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లోని పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు పలువురు చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డికి అభినందనలు తెలిపి పుట్టినరోజు వుభాకాంక్షలు తెలియజేశారు. శామీర్‌పేట రైతు సేవా సహకార సంఘంలో చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి చేత కేక్‌ను కట్ చేయించి డైరక్టర్లు, సిబ్బంది ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. రైతులకు సేవలు అందించటానికి అందుబాటులో ఉంటున్నట్లు శామీర్‌పేట సొసైటీ నుంచి మరిన్ని సేవలు అందించే విధంగ కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దీనిలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



.శామీర్‌పేటలోని శ్రీరేణుకాఎల్లమ్మ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తుల దృశ్యం

**శామీర్‌పేట, జూలై 11, ప్రభాతవార్త**
శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు భారీ సంఖ్యలో విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆ తరువాత ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. దీనిలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.అయితే బొమ్మరాసిపేట్‌కు చెందిన అశోక్, అనిత దంపతులు 25కిలోల బియ్యం, అలియాబాద్‌కు చెందిన బండి రాంరెడ్డి లక్ష్మి దంపతులు 25కిలోల బియ్యంను అన్నదానం కోసం అందజేశారు. దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివిధ గ్రామాల ప్రజాప్రతినిధు లు, భక్తులు, అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదంను స్వీకరించారు.

## పారిశుధ్య కార్మికుల సమస్యను పరిష్కరించాలి



మండల పరిషత్ కార్యాలయం వద్ద కార్మికులతో కలిసి ధర్నా చేస్తున్న బిజేపి నాయకులు

**కీసర,జూలై11,ప్రభాతవార్తః**
మండలంలోని పారిశుద్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని బిజేపి పార్టీ డిమాండ్ చేసింది.మంగళవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద కార్మికులతో కలిసి ధర్నా చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా టైంలో గ్రామంలోని పారిశుద్య కార్మికులు చేసిన సేవ మరువలేని వన్నారు.ఒక డాక్టర్,ఒక పోలీస్ ఏ విదంగా పని చేశారో పారిశుద్య కార్మికులు కూడా అదే విదంగా పని చేశారన్నారు.వారు చేసిన పనికి విలువ కట్టలేనిదన్నారు.సమాజంలో మనిషి యొక్క వ్యర్దాలను ప్రతి రోజు శుభ్రం చేస్తున్న ఏకైక కార్మికులు పారిశుద్య కార్మికులు కనీసం వారికి బూట్లు, గ్లౌసులు గాని ప్రభుత్వం సమకూర్చడం లేదన్నారు.20 వేల జీతం వచ్చే కుటుంబ జీవనం సాగించడం కష్టంగా ఉన్న రోజుల్లో వారికి రూపాయలు 8 వేల 500 వందలు ఎలా సరిపోతాయో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు.కనీసం వారు ఇచ్చే జీతాలు అయిన ప్రతి నెల ఇవ్వకుండా కార్మికుల కష్టాన్ని దోచుకుంటుందన్నారు.వెంటనే పారిశుద్య కార్మికుల న్యాయమైన కోరికలను ఈఎస్ఐ,పిఎఫ్ ఉద్యోగ భద్రత,కార్మికు లకు ఎద్దైనా ప్రమాదం జరిగి అకాల మరణం సంబవిస్తే కుటుంబ భద్రత (భీమా సౌకర్యం) కల్పించాలని బిజేపి పార్టీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో బోగారం ఎంపిటిసి సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి,బిజేవైఎం ఉపాధ్యక్షులు నల్ల వెంకట్‌రెడ్డి,జిల్లా నాయకులు మెట్టు క్రిష్ణయాదవ్,కీసర గ్రామ శాఖ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్,బూత్ అధ్యక్షులు చంద్రమోళి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వ్యవసాయం దేశానికే ఆదర్శం

**-ఉచిత విద్యుత్ వద్దనడం మతిచెడి మాట్లాడినట్లే**
**-రేవంత్ వ్యాఖ్యలపై నిప్పులు చెరిగిన జడ్పివైస్ చైర్మన్**



నందిగామలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్

**నందిగామ జూలై11,ప్రభాతవార్త :**
తెలంగాణ వ్యవసాయం దేశానికే ఆదర్శమని ,రైతులకు ఉచిత విద్యుత్ వద్దని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వాఖ్యలపై జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ నిప్పులు చేరిగారు.ఒక ఎకరానికి నీళ్ల పట్టాలంటే ఒక గంట సరిపోతుందని,అలాంటప్పుడు నిరంతరం ఉచిత విద్యుత్ ఎందుకు? అని రేవంత్ చేసిన వాఖ్యలను ఖండిస్తూ మంగళవారం నందిగామ మండల కేంద్రంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్పివైస్ చైర్మన్ మాట్లాడుతూ...దేశానికి అన్నం పంచే అన్నదాతలకు ఉచిత విద్యుత్ అక్కర్లేదనడం మతిచెడి మాట్లాడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతులకు ఉచిత విద్యుత్ మూడు గంటలు చాలన్న రేవంత్ వాఖ్యలపై యావత్ రైతాంగం ఖండించాలన్నారు.ఉచిత విద్యుత్ రద్దు చేయాలన్న కాంగ్రెస్ ఆలోచన దుర్మార్గం అని విమర్శించారు.భవిష్యత్తులో కాంగ్రెస్‌కు ఓటేసేనత గోస పడే రోజులొస్తాయని రైతు వ్యతిరేక పార్టీ నాయకుని దిష్టిబొమ్మ దగ్గం చేయాలని పిలునిచ్చారు.ఈ విలేకర్ల సమావేశంలోఓ చేగూరు సింగిల్ విండో మాజీ చైర్మన్ ఎం.విఠల్,సినియర్ నాయకుడు కృష్ణ,తదితరులున్నారు.

## గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి

**-చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య**



దేవరంపల్లి గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకుంటున్న చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల, జులై 11, ప్రభాతవార్త :**
గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుభోదయం కార్యక్రమంలో భాగంగా మంగళవారం చేవెళ్ల మండలం దేవరంపల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ ప్రజల కోసం ప్రవేశ పెట్టిన పథకాలు అందేవిధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందన్నారు. రైతుల కోసం రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలను అందజేస్తున్నామన్నారు. రైతులకు ఐదు లక్షల రూపాయలను అందజేస్తున్న ఎకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమే అన్నారు. నూతన వ్యవసాయ చట్టం పట్ట రైతులు తీవ్ర అందోళన సంక్షేమం, అభివృద్ధి రెండు చక్రాలుగా తెలంగాణ అభివృద్దిలో దూసుకుపోతుందన్నారు. తెలంగాణ రాకముందు వచ్చిన తరువాత రైతుల పరిస్దితి ఎంతో మెరుగ్గా ఉందన్నారు. గ్రామాలల్లోని సమస్యలను అంచలంటేలుగా పరిష్కరించడంతో పాటు అభివృద్దిని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల క్రిష్టారెడ్డి, చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి, జడ్పిటిసి మర్పల్లి మాలతీ, వైఎస్ ఎంపిపి శివప్రసాద్, ఖానాపూర్ ఎంపిటిసి వాసవినారాయణ, దేవరంపల్లి సర్పంచ్ నరహరిరెడ్డి, మార్కెట్ కమిటి వైఎస్ చైర్మన్ నర్సింలు, బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ప్రభాకర్, సీనియర్ నాయకులు మల్గారి రమణారెడ్డి, మాధవరెడ్డి, మర్పల్లి క్రిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మా సల్లంగా చూడు పోచమ్మ తల్లి

**-నాగులపల్లిలో ఘనంగా ఆషాడా బోనాలు**



బోనాలతో ఊరేగింపుగా వెళుతున్న మహిళలు

**పెద్దేముల్, జులై 11, ప్రభాతవార్త:**
అమ్మా సల్లంగా చూడు పోచమ్మ తల్లి అంటు గ్రామస్థులు అమ్మవారిని వేడుకున్నారు. ఆషాడ బోనాలను పురస్కరంచుకొని పెద్దేముల్ మండలం నాగులపల్లి గ్రామంలో మంగళవారం పోచమ్మ దేవతకు మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో ఊరేగింపుగా వెళ్ళారు. ఆలయ ప్రదక్షిణలు నిర్వహించి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్దిగా పండాలని, పిల్లపాపలను సల్లంగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. డప్పు డోలు వాయిద్యాల చప్పుళ్ళకు శివసత్తులు పూనకాలతో ఊగిపోయారు. ఆషాడ బోనాల సందర్బంగా నాగులపల్లిలో పండుగ వాతవరణం నెలకొంది.

## కిరణ్ స్కూల్ ఆవరణలో విద్యార్థుల తల్లిదండ్రుల ధర్నా



బోడుప్పల్‌లోని కిరణ్ ఇంటర్నేషన్ స్కూల్‌లో ధర్నా చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

**బోడుప్పల్, జులై 11 (ప్రభాతవార్త) :**
అనుమతిలేని భవనంలో తరగతులు నిర్వహిస్తున్న బోడుప్పల్‌లోని కిరణ్ ఇంటర్నేషన్ స్కూల్ గుర్తింపును వెంటనే రద్దు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం పాఠశాల ఆవరణలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, విదార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యం మెయిన్ క్యాంపస్‌ను చూపించి అడ్మిషన్లు తీసుకుందన్నారు. అనంతరం క్యాంపస్‌కు ఎదురుగా ఉన్న అనుమతిలేని బిల్డింగ్‌లో చిన్న పిల్లలకు తరగతులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. అనుమతులు లేని బిల్డింగ్‌లో తరగతులు నిర్వహించవద్దని డిమాండ్ చేశారు. విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని ఎడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు.

## ఆటోను ఢీ కొట్టిన కేసులో నిందితుడు అరెస్టు

**-ఎస్ఐ విద్యాచరణ్‌రెడ్డితో పాటు సిబ్బందికి అభినందనలు తెలిపిన జిల్లా ఎస్‌పి**

**పెద్దేముల్, జులై 11, ప్రభాతవార్త:** ఆటోను గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టిన కేసులో పోలీసులు 24 గంటలలోపే కేసును చేధించి నిందితుడిని అరెస్టు చేయడంతో జిల్లా ఎస్‌పి కోటిరెడ్డి ఎస్ఐ విద్యాచరన్‌రెడ్డితో పాటు పోలీసు సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఎస్ఐ విద్యాచరణ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... ఈ నెల 9వ తేదిన ధారూర్ మండలం గట్టెపల్లి గ్రామానికి చెందిన మృతుడు కమ్మరి ప్రణయచారీ అనే వ్యక్తి తన ఆటోలో తట్టెపల్లి నుంచి తాండూరుకు వస్తుండగా కందనెల్లితాండా గ్రామ శివారులోని వై జంక్షన్ వద్ద తాండూరు వైపు నుంచి ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనం అతి వేగంగా, అ జాగ్రత్తగా నడుపుకుంటు వచ్చి ఆటోను ఢీ కొట్టడంతో ఆటో నడుపుతున్న ప్రణయచారీ అక్కడికక్కడే మృతిచెందాడు. ఇట్టి కేసులో మృతుడి తండ్రి సురేష్‌చారీ పిర్యాదు చేయగా ఎస్ఐ విద్యాచరన్‌రెడ్డితన సిబ్బందితో కలిసి కుంచారం, జహీరాబాద్ ప్రాంతాలలో గాలింపు చర్యలు చేపట్టి ఎట్టకేలకు జహీరాబాద్‌లో నేరవాహనం అయిన తుపాన్‌తో పాటు డ్రైవర్ అన్సారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ప్రమాదం జరిగిన 24 గంటలలోపే కేసును చేధించడంతో జిల్లా ఎస్‌పి కోటిరెడ్డి ఎస్ఐ విద్యాచరన్‌రెడ్డితో పాటు పోలీసు సిబ్బందికి అభినందనలు తెలిపారు. వాహనదారులు రోడ్డు నిబంధనలను కచ్చితంగా పాటించాలని, ర్యాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ మానుకోవాలని రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండి ఇతరులను అప్రమత్తం చేయాలని ఎస్‌పి సూచించినట్లు ఎస్ఐ తెలిపారు.



పోలీసుల అదుపులో నిందితుడు

# ఆమనగల్లును అన్ని విధాల అభివృద్ధి పరుస్తాం

**-డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలు 50పడకల ఆసుపత్రి మంజూరు**

**-వివరాలు వెల్లడించిన ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్**

**ఆమనగల్లు, జులై11, ప్రభాతవార్త:**
ఎన్నికల ముందు ఆమనగల్లు పూర్వ సమితీ ప్రజలకు ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేరుస్తున్నట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ అన్నారు. తలకొండపల్లి, కడ్తాల, మాడ్గుల, ఆమనగల్లు మండలాలకు ముఖ్య పట్టణంగా పేరుగాంచిన ఆమనగల్లును ప్రభుత్వ సహకారంతో పూర్వ వైభవం తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన పాలన అందిస్తున్నట్లు ఆయన వివరించారు. ఆమనగల్లు మండలానికీ ప్రభుత్వ డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలు, వ్యవసాయశాఖ ఏడిఏ, ప్రభుత్వ ఆసుపత్రి 50 పడకల స్థాయి పెంపు, తలకొండపల్లి మండలానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలను ప్రభుత్వం మంజూరు చేసిన సంధర్భంగా ఆయన మంగళవారం ఆమనగల్లు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో జడ్పిటీసీ అనురాధపత్యానాయక్, ఎంపీపీ అనితవిజయ్, మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు పొనుగోటి అర్జున్ రావు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నిట్టనారాయణ, పట్టణ అధ్యక్షుడు పత్యానాయక్ కలిసి స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఆమనగల్లు వెనుకబాటుతనానికి రాజకీయ పరిస్థితులే కారణమన్నారు. గత ఎన్నికల ముందు ముఖ్యమంత్రి కేసిఆర్ ఆమనగల్లు పట్టణంలో పర్యటించడంతో ఆమనగల్లుకు పట్టిన గ్రహణం వీడి నేడు పూర్వ వైభవం దిశగా ప్రగతి బాట పట్టిందన్నారు. ఆమనగల్లు పట్టణాన్ని అభివృద్ధి పరిస్తే ఆమనగల్లు, తలకొండపల్లి, మాడ్గుల, ఇర్విన్, కడ్తాల మండలాల ప్రజలకు పాలన సౌలభ్యం లభిస్తుందన్నారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు. అలాగే కల్వకుర్తి నియోజకవర్గం రెండు జిల్లాల పరిధిలో ఉండడంతో పాలన పరమైన సమస్యలు, జాప్యం ఎదురౌతున్నాయని, ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లి ఆమనగల్లును డివిజన్ కేంద్రంగా పాలన చేయాలని కోరినట్లు ఆయన వివరించారు. అందుకు ముఖ్యమంత్రి సైతం సానుకూలంగా స్పందించారని, త్వరలోనే డివిజన్ కార్యాయాలు ఆర్డీఏ, ఏసిపి, ఎస్టిఓ, సబ్ రిజిస్ట్రర్, మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాలు ఏర్పాటు ఆవశ్యకత ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయినట్లు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ వివరించారు. ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థల వివాదం త్వరలోనే పరిష్కారం అవుతుందని, అదే స్థలంలో ఉన్నత విద్యాసంస్థలను ఏర్పాటు చేసి ప్రజలకు ఉన్నత చదువులను చేరువ చేస్తామన్నారు.



ఆమనగల్లులో విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్

**కాంగ్రెస్ పార్టీపై వ్యాఖ్యలపై మండిపాటు**

తెలంగాణ రాష్ట్రం వ్యవసాయరంగానికి ఇస్తున్న ఉచిత కరంటు, 24గంటల సరఫరాపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యతిరేకంగా మాట్లాడడం ఆయన అవివేకానికి నిదర్శనమని కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మిషన్ కాకతీయ పథకంతో భూగర్భజలాలు పెరిగి సాగు విస్తీర్ణత శాతం పెరిగిపోయిందని, దీంతో రైతులకు నాణ్యమైన కరంటు, 24గంటల సరఫరా వంటి పథకాన్ని పగడ్బంధీగా అమలు చేస్తున్నారన్నారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీ రైతులను అదోగతి పాలు చేసేందుకు కుట్రలు పన్నుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ వైఖరిని నిరసిస్తూ తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ రైతు విభాగం నేతృత్వంలో పార్టీ నిరసన కార్యక్రమాలు చేపడుతుందని ఆయన వివరించారు. మండల కేంద్రాలతోపాటు, నియోజకవర్గం, జిల్లా స్థాయిలలో మూడు రోజుల పాటు నిరసన కార్యక్రమాలు ఉంటాయని ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు చుక్క నిరంజన్‌గౌడ్, సరితపంతునాయక్, టి. రామకృష్ణ, పూసలి భాస్కర్, గండికోట శంకర్, వంకేశ్వరం భీమయ్య, రమేశ్‌నాయక్, వడ్డె వెంకటేశ్, శ్రీనునాయక్, రమేశ్‌నాయక్, జంతుక కిరణ్, కొమ్ము ప్రసాద్, గాజుల రమేశ్ తదితరులు ఉన్నారు.

# ప్రతి పల్లెను అభివృద్ధి చేసిన ఘనత సిఎం కెసిఆర్‌దే

**షాబాద్, జులై 11, ప్రభాతవార్త :**
ప్రతి పల్లెను అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని, ప్రజా సమస్యలను పరిష్కరిస్తేనే పార్టీ పటిష్టంగా ఉంటుందని అందుకు జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి నిర్వహిస్తున్న పల్లెపల్లెకు కార్యక్రమం నిదర్శమని జడ్పీచైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి పేర్కొన్నారు. పల్లెపల్లెకు పట్నం అవినాష్‌రెడ్డి కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని హైతాబాద్, పెదవేడు, నాన్‌దర్‌ఖాన్‌పేట్, లింగారెడ్డిగూడ గ్రామాల్లో స్థానిక జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డితో కలిసి ప్రజాసమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... దేశంలో ఎక్కడలేని విధంగా సీఎం కేసీఆర్ అందిస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు, రైతుబీమా, 24గంటల ఉచిత విద్యుత్ సరఫరా, దళిత బంధు, కేసీఆర్ కిట్లు తదితర సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రతి ఇంటికి ఎదో ఒక సంక్షేమ పథకం అందుతుందన్నారు. పట్నం అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ.... జడ్పీచైర్‌పర్సన్ అనితారెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్యల సహకారంతో మండలానికి అధిక నిధులు తీసుకువచ్చి మరింత అభివృద్ధి చేస్తానన్నారు. గ్రామాల్లో ఏమైన సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరిస్తానన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగ్‌రావు, ప్రధాన కార్యదర్శి శ్రీరాంరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు పీసరి సతీష్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు చాంద్‌పాష, ఏఎంసీ మాజీ చైర్మెన్‌లు శ్రీనివాస్‌గౌడ్, వెంకటయ్య, నాయకులు నర్సింహ్మారెడ్డి, దర్శన్, భూపాల్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, సర్పంచులు మల్లేష్, శ్రీనివాస్‌గౌడ్, లింగం, సులోచన, నరేందర్‌రెడ్డి, దర్శన్, నర్సింహ్మారెడ్డి, ఆయా గ్రామాల ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.



పెదవేడు గ్రామంలో మాట్లాడుతున్న జడ్పీచైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి

## ఎనిమల్ కంట్రోల్ సెంటర్ భవన నిర్మాణ పనులను పరిశీలన



పోచారం మున్సిపల్ నారపల్లిలో నిర్మాణంలో ఉన్న ఏనిమల్ కంట్రోల్ సెంటర్ భవంతిని పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, జులై 11, ప్రభాతవార్త:**
పోచారం మున్సిపల్ పరిధిలోని నారపల్లిలో నిర్మాణంలో ఎనిమల్ కంట్రోల్ సెంటర్ భవనాన్ని జిల్లా స్థానిక సంస్థల జాయింట్ కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య మంగళవారం సందర్శించి పరిశీలించారు. మున్సిపల్ సాధారణ నిధులు దాదాపు 35 లక్షలతో నిర్మితమౌతున్న ఎనిమల్ కంట్రోల్ సెంటర్ భవంతిని జిల్లా అదనపు కలెక్టర్, మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డితో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్ణిత గడువు లోగా పూర్తి చేయాలని కోరారు. అదనపు కలెక్టర్ వెంబడి మున్సిపల్ కమిషనర్ ఎ. సురేశ్, చైర్మన్ బి. కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, స్థానిక కౌన్సిలర్ సుధాలక్ష్మి, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ. అక్రం అలీ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఏబీవీపీ ముందుంటుంది



మాట్లాడుతున్న ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ సందీపనీ ఇంచార్జీ బర్ల శ్రీకాంత్

**షాబాద్, జులై 11, ప్రభాతవార్త :**
విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఏబీవీపీ ముందుంటుందని ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ సందీపనీ ఇంచార్జీ బర్ల శ్రీకాంత్ తెలిపారు. ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ధ్యానహిత ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఏబీవీపీ ఎప్పుడు ముందుంటుందన్నారు. 1949 జులై 9న పురుడుపోసుకుని దేశంలోనే అతిపెద్ద స్టూడెంట్ ఆర్గనైజేష్‌గా ఏబీవీపీ నిలిచిందన్నారు. దేశ భవిష్యత్తు కోసం అనుక్షణం పోరాటం చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు ప్రవీణ్, వేణుగోపాల్, మధుకిరణ్, విజయ్, రాకేష్, నందు తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

**కొడంగల్, జులై11, ప్రభాతవార్త ః**
కొడంగల్ పురపాలక సంఘం కౌన్సిల్ చైర్మన్, వార్డు కౌన్సిలర్స్, కోఆప్షన్, కమీషనర్ అధ్వర్యంలో బుధవారం అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రతి వార్డులో పది లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీల ఏర్పాటు చేయడం కోసం కొలతలు, అంచనాలను తయారు చేయాలని మున్సిపల్ ఇంజనీర్‌ను ఆదేశించడం జరిగిందన్నారు. వివిధ రకాల వ్యాపార, వాణిజ్య సముదాయాలు కిరాణ దుకాణం, సూపర్ మార్కెట్లు, బేకరీలు, స్వీట్ హౌస్‌లు, హోటల్స్, కూరగాయాల వ్యాపారులు, ఇతర దుకాణ యాజమానులకు స్వచ్ భారత్ స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా 125 మైక్రోన్ల కన్నా తక్కువ ఉన్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను నిషేదించుటకు ప్రభుత్వం సర్కులర్‌లను జారీచేయడం జరిగిందన్నారు. గతంలోనే దుకాణదారులకు నోటీస్‌లు, మైక్ అనాన్స్‌మెంట్‌ల ద్వార తెలియజేయడం జరిగిందని స్వచ్ఛ కొడంగల్‌గా మార్చేందుకు ప్రతిఒక్కరు భాగస్వామ్యం కావాలని అన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లు వాడినా, అమ్మినా 5వందల నుండి 50వేల వరకు జరిమాన విధించుటకు కౌన్సిల్ ఆమోదం తెలపడం జరిగింది. ప్రతి వార్డులో హరితహరం పనులకు ఖర్చులను మున్సిపల్ సాధరణ నిధుల నుండి ట్రీగార్డ్సుకు 3లక్షలు, లేబర్ కోసం 2లక్షలు, బాంబుస్టిక్స్ కొనుగోలుకు 3లక్షలు, గుంతలు తీయడం వాహానాలు, ఇతర ఖర్చులకు 3లక్షలు ఖర్చు చేయుటకు ఆమోదం తెలపడం జరిగిందన్నారు. పారిశుద్ధ్య పనులలో భాగంగా అన్ని వార్డులలో తిమోపాస్ ఆయిల్, హైపోక్లోరైడ్ ఆయిల్, ఆయిల్ బాల్స్ ఏర్పాటు చేయడం కోసం అవసరమైన సామాగ్రి కొనుగోలు చేయుటకు 5లక్షల రూపాయాలు అవసరం అవుతాయని మున్సిపల్ ఇంజనీర్ తయారు చేసిన అంచనాలకు కౌన్సిలర్ ఆమోదం తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి : టిఎస్ యుటిఎఫ్

**యాచారం, జులై 11 ప్రభాతవార్త**
సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్దరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న నిర్వహించే రాష్ట్ర స్థాయి సదస్సును విజయవంతం చేయాలని మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాయింట్ ఫోరం ఫరర్ రిస్టోరేషన్ ఆఫ్ ఓపీఎస్ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ 30-40 సంవత్సరాల నుండి ప్రభుత్వ ఉద్యోగం చేసి సర్వీస్ అందించిన ఉద్యోగి రిటైర్డ్ అయినా తరువాత పెన్షన్‌కు నోచుకోవడం లేదని, చివరి దశలో ఆర్థిక ఇబ్బందులకు గురైమానసికంగా, శారీరకంగా కృంగిపోయి ఎన్నో ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందన్నారు. పెన్షన్ పొందడం ప్రభుత్వ ఉద్యోగుల హక్కు అని సుప్రీం కోర్టు చెప్పినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెడచెవిన పెడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు ఐక్య ంగా కదిలి దుర్మార్గమైన సీపీఎస్ విధానాన్ని రద్దు చేయించుకోవాలని, అందుకు ప్రతి ఒక్క ఉద్యోగి 23వ తేదీన హైద్రాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కోశాధికారి డాక్టర్ జగన్నాథ్, మండల అధ్యక్ష, కార్యదర్శులు సలవాల నరసింహ, అంజయ్య, జంగయ్య, ఆంజనేయులు, జగదీష్, ప్రధానోపాధ్యాయుడు రాజేందర్‌గౌడ్, రమేష్, వెంకటాచారి, దేవదాస్, ఆనంద్ జోసెఫ్, సుజాత, కృష్ణవేణి, గోపాల్, సిపిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టిఎస్ యుటిఎఫ్ నాయకులు

## పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కళాబృందం.

**కొడంగల్, జులై11, ప్రభాతవార్త ః**
వికారాబాద్ జిల్లా ఎస్‌పి ఎన్ కోటిరెడ్డి ఆదేశాలతో కొడంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీస్ కళాబృందంచే అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎస్ఐ రవిగౌడ్ తెలిపారు. కళాశాల విద్యార్థులు ఆత్మహత్యలు, రోడ్డు భద్రత, డ్రంక్ అండ్ డ్రైవ్, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, బ్యాంకింగ్ ఆన్లైన్ మోసాలు, మహిళలపై జరుగుతున్న నేరాలు, డయల్ 100, సీ టీం 181 , బాల్యవావాహాలు, మానవ అక్రమ రవాణా 1098 గురించి, గంజాయి, డ్రగ్స్ నిషేధం, సైబర్ క్రైమ్ 1930 తదితర అంశాలపైన అవగాహన కల్పించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు, డబ్ల్యుపిసీఎస్ రాజియా, లలీత, సాయిఐశ్వర్య పాల్గొన్నారు.

## దిగ్విజయంగా కొనసాగుతున్న సోమయాగ ఉత్సవం



శంకర్‌పల్లి మండలం ప్రొద్దుటూరులో కొనసాగుతున్న అప్తోర్యామ ఉత్కృష్ణ సోమయాగోత్సవ ప్రక్రియ

**శంకర్‌పల్లి, జులై 11 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం ప్రొద్దుటూరులో అప్తోర్యామ ఉత్కృష్ణ సోమయాగోత్సవాలు దిగ్విజయంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో పలువురు ప్రముఖులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సంగారెడ్డి ఆర్‌డిఓ రవీందర్‌రెడ్డి, ప్రగతి గ్రూప్ చైర్మన్ జివికె రావు తదితరులు యాగంలో పాల్గొని విఘ్నేశ్వరుని ఆశీస్సులు పొందారు. ఈ ఉత్సవాల్లో భాగంగా 9వ రోజు మంగళవారం ఉదయం 5 గంటల నుంచి అతిరాత్రం ఆగ్నేయ యాగం, స్తుత శస్త్రములు, దక్షిణా దానం, సర్వపృష్ఠ స్తుత శస్త్రములు, హవిర్యాగములు, యజ్ఞ పాయసం, షోడశీ శాస్త్రం, రాత్రి పర్యాయం అశ్విని శస్త్రం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ప్రగతి సుధామ ఆధ్వర్యంలో ప్రకృతి మాతా ఫౌండేషన్ ప్రాంగణంలో ఈ నెల 13వ తేదీ వరకు ఈ యాగం కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. భక్తులందరు విచ్చేసి విఘ్నేశ్వరుడి కృపకు పాత్రులు కావాలని కోరారు. యామవరం దీక్షిత అనంతకృష్ణ వాజపేయ యాజి ఆధ్వర్యంలో ఈ అప్తోర్యామ ఉత్కృష్ణ సోమయాగోత్సవాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రగతి గ్రూప్ ఎండి అజయ్ చంద్ర, డైరక్టర్ రామకృష్ణ, డా.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

**బొంరాస్‌పేట్, జులై11, ప్రభాతవార్త ః**
గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలంటూ బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యలయం అవరణలో సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె చేపట్టి ఉధృతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. మంగళవారం సమ్మెలో భాగంగా అంబేద్కర్ విగ్రహంకు వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంకు మద్దతు తెలిపిన సిఐటీయూ జిల్లానాయకులు బుస్స చంద్రయ్య. గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి వారికి కార్మిక చట్టాలను అమలు చేయాలన్నారు. జీఓ 51ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు మల్లేష్ యాదవ్, సుభాన్, నర్సిములు, సుధకర్, కమలమ్మ, నర్సమ్మ, పారిబాయి, దేవులిబాయి తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహంకు వినతిపత్రం అందిస్తున్న కార్మికులు.

**దౌల్తాబాద్ మండలంలో...**

**దౌల్తాబాద్, జులై 11 ప్రభాతవార్త ః** గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి మాటూర్ హన్మంతు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో పంచాయతీ కార్మికుల సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. చాలి చాలనీ వేతనాలతో విధులు నిర్వహిస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. అనంతరం కార్మికులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



దౌల్తాబాద్‌లో కార్మికులకు అన్నదానం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## మున్సిపల్‌లో అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



అభివృద్ధి పనుల గురించి అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**కొడంగల్ రూరల్, జులై 11 ( ప్రభాతవార్త)ః**
మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పి.నరేందర్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. గాంధీనగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి ప్రారంభించారు. పనుల్లో నాణ్యత పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**-ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల కార్యకర్తలు**

కొడంగల్ మండల పరిధిలోని అంగడిరైచూర్ గ్రామంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి దాదాపు 250 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలతో ఎమ్మెల్యే ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, కష్టపడి పని చేసే వారికి సముచిత స్థానం కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.